క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అరకులోయ రూరల్ : మండలంలో అరకులోయ సెక్షన్ పరిధిలో సుంకరమెట్ట ఫీడర్ 33 కేవీ లైన్ మరమ్మతు పనులు ఉండడంతో శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సుంకరమెట్ట, చొంపి, బస్కీ, సిర్గం, మాడగడ, కొత్తభల్లుగుడ పంచాయతీల పరిధిలో విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఈఈ ఎ.వి.ఎస్.ఎం.అప్పారావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

వృద్ధుడికి సన్మానం


వృద్ధుడు లచ్చును సత్కరిస్తున్న అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం

అరకులోయ రూరల్: మండలంలో సిర్గం పంచాయతీ తెంగడవలసకు చెందిన వృద్ధుడు కిల్లో లచ్చును వైఎస్సార్‌సీపీ అరకు అసెంబ్లీ అభ్యర్థి రేగం మత్స్యలింగం సత్కరించారు. గురువారం ఆయన గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుండగా అతను ఎదురుపడ్డాడు. అతడిని శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా లచ్చు మాట్లాడుతూ వైఎస్, ఆయన కుటుంబానికి వీరాభిమాని అని చెప్పాడు. వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, అరకులోయ టౌన్ ఎంపీటీసీ సభ్యుడు దురియా ఆనంద్‌కుమార్, సర్పంచ్ కాంతమ్మ, మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ పాల్గొన్నారు.

ప్రశాంత ఎన్నికలకు సహకరించాలి


కామయ్యపేటలో గ్రామస్తులతో మాట్లాడుతున్న సీఐ నాయుడు

హుకుంపేట: మండలంలోని తీగలవలస, కామయ్యపేట గ్రామాల్లో సీఐ సన్యాసినాయుడు గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద గొడవలు, అల్లర్లకు పాల్పడవద్దన్నారు. ఎన్నికల నిబంధనలు పాటించాలని సూచించారు. ప్రశాంత ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు. సర్పంచ్ పాంగి బేసు, సిబ్బంది పాల్గొన్నారు.

నీటి సమస్యను పరిష్కరించాలి

ముంచంగిపుట్టు: స్థానిక పీహెచ్‌సీని ఐద్వా మండల అధ్యక్షురాలు సోనియా ఈశ్వరి గురువారం సందర్శించారు. పలువురు రోగులు పీహెచ్‌సీలో నీటి సమస్యను తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ అధికారులు స్పందించి పీహెచ్‌సీలో నీటి సమస్య పరిష్కరించాలని కోరారు.

హనుమాన్ విగ్రహం వితరణ



సీలేరు: స్థానిక ఆంజనేయస్వామి వారి ఆలయానికి దారకొండ(ఏనుగుబయలు)గ్రామానికి చెందిన భక్తులు సేవాకుల చంద్రశేఖర్ దంపతులు గురువారం 2 కిలోల వెండి హనుమాన్ విగ్రహాన్ని సమర్పించారు. ఈ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయంలో ప్రతిష్ఠించారు. విగ్రహాన్ని సమర్పించిన భక్తులు చంద్రశేఖర్ దంపతులను ఆలయ కమిటీ నిర్వాహకులు దార్రాజు, బాబి, రామకృష్ణ తదితరులు దుశ్శాలువాతో సత్కరించారు.

ఓటు హక్కుపై అవగాహన


టేకులబోరులో స్థానికులకు అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ మురళీకృష్ణ

కూనవరం: మండలంలోని టేకులబోరు గ్రామంలో తహసీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ గురువారం పర్యటించారు. గ్రామస్తులకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎండ దెబ్బ తగలకుండా ఎక్కువగా నీరు, మజ్జిగ, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం వంటి పానీయాలు తీసుకోవాలన్నారు. తప్పని పరిస్థితుల్లో బయటకు వచ్చినపుడు తలకు టోపీ పెట్టుకోవాలని, చెవులకు రుమాలు కట్టుకోవాలని సూచించారు.

పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నియంత్రణ


జి.మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్యాధికారులు శశికాంత్, రవిచంద్రశేఖర్

- ఘనంగా మలేరియా నివారణ దినోత్సవం
- వాడవాడలా అవగాహన ర్యాలీలు


పినకోటలోని ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది


జడ్డంగిలో ర్యాలీలో వైద్యాధికారులు, సిబ్బంది

ప్రపంచ మలేరియా నిర్మూలన దినోత్సవాన్ని గురువారం అల్లూరి జిల్లా వ్యాప్తంగా వైద్యాధికారుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాడవాడలా అవగాహన ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వైద్యులు మలేరియా నిర్మూలనపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మలేరియా నిర్మూలనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ మలేరియా, దోమకాటు వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల పరిసరాల్లో చెత్తచెదారం, మురుగనీరు నిల్వ లేకుండా చూడాలన్నారు. ప్రతి వారంలో ఒక రోజు డ్రైడే పాటించాలని సూచించారు. దోమ కాటు వల్ల చికెన్ గున్యా, డెంగీ, మలేరియా వంటి వ్యాధులు సోకి ప్రాణాలకే ప్రమాదమని అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మలేరియా వ్యాధి లక్షణాలు, నివారణ, దోమలమందు పిచికారీ, దోమతెరల వినియోగం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే మలేరియా నియంత్రణ సాధ్యమన్నారు. మలేరియా రహిత ప్రపంచాన్ని నిర్మిద్దామని పిలుపునిచ్చారు.


గంగవరంలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది


చింతపల్లిలో అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది


డుంబ్రిగుడలోని ర్యాలీ నిర్వహిస్తున్న పీహెచ్‌సీ వైద్య సిబ్బంది

అనంతగిరి: మండలంలోని పినకోట పీహెచ్‌సీ పరిధిలో నిర్వహించిన మలేరియాపై అవగాహన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు వెంకటేష్, రూప్‌చంద్ తదితరులు పాల్గొన్నారు. వైద్య సిబ్బంది గంగరాజు, రవిశర్మ, రమణరావు, సావిత్రి తదితరులు పాల్గొన్నారు. అనంతగిరి, లంగుపర్తి, పినకోట, భీమవారం నాలుగు పీహెచ్‌సీల్లో పరిధిలోని, అనంతగిరి, లక్ష్మీపురం, పెద్దూరు, మాలింగవలస తదితర 204 గ్రామాల్లో స్ప్రేయింగ్ పిచికారీ పనులు చేసినట్టు హెల్త్ అసిస్టెంట్ శెట్టి సింహాచలం, ఎంఎల్‌టీ రామచంద్రరావు, ఆశ సుందరీ, తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: స్థానిక పీహెచ్‌సీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సౌమ్య, ఆస్పత్రి విస్తరణ అధికారి కోడా మహేష్, సిబ్బంది జమ్మే పాల్గొన్నారు.

డుంబ్రిగుడ(అరకులోయటౌన్): మండల కేంద్రంలోని వైద్యాధికారిని అంబిక ఆధ్వర్యంలోని మలేరియా నివారణపై అవగాహన ర్యాలీ గురువారం నిర్వహించారు.

జి.మాడుగుల: స్థానిక ప్రభుత్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ శశికాంత్, రవిచంద్రశేఖర్, ఎంపీహెచ్‌ఈవో ఎస్.ప్రకాష్, ఏఎస్ఎం చిన్నతల్లి, వైద్య సిబ్బంది. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: స్థానిక ఏరియా ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పీహెచ్‌సీ సూపరింటెండెంట్ డాక్టర్ చంద్రశేఖర్, ఏఎంవో సత్యనారాయణ, వైద్యులు సౌమ్య, రాజా రవీంద్ర, ఎస్‌యూవోలు కన్నబాబు, చిట్టిబాబు, ఎంటీఎస్ శ్రావణి పాల్గొన్నారు.

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం, డౌనూరు, యూ.చీడిపాలెం ఆస్పత్రుల పరిధిలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. వైద్యులు లలిత, రాజేంద్రపాలెంలో సీహెచ్‌వో ప్రశాంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చింతూరు: మండల కేంద్రంలోని వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీలో వైద్యులు ఉదయ్ కుమార్‌రెడ్డి, నిఖిల్, ఎంపీహెచ్‌ఈవో రాంప్రసాద్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: గౌరీదేవిపేట, తోటపల్లి ప్రాంతాల్లో వైద్యులు దేవినాగ్, శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో హెచ్‌వీ లక్ష్మి,సిబ్బంది సత్తిబాబు, దీప్తి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జడ్డంగి పీహెచ్‌సీ పరిధిలో జరిగిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ జి.నాగార్జున, ఎంపీహెచ్‌ఈఓ లక్ష్మణరావు, ఎస్‌యూఓ ప్రసాద్, హెచ్వీ రమణ, రాజవొమ్మంగి, లాగరాయి పీహెచ్‌సీలలో పనిచేస్తున్న ఏఎన్ఎం, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని గంగవరం, పిడతమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమంలో వైద్యాధికారులు భావన , సాయి రతన్, సబ్ యూనిట్ అధికారి సూరిబాబు, మలేరియా సిబ్బంది యోహాన్, అప్పలస్వామి, త్రిమూర్తులు, శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వై.రామవరం: మండలంలోని చవిటిదిబ్బలు పీహెచ్‌సీ వైద్యాధికారులు దినేష్, నరేంద్రల పర్యవేక్షణలో మలేరియా టెక్నీషియన్ పల్లాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వై.రామవరంలో దోమల నివారణ మందు పిచికారీ పనులు చేయించారు. ఎంపీడీవో రవికిషోర్ పరిశీలించారు. వైద్యారోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


హుకుంపేటలో మలేరియపై అవగాహన ర్యాలీ చేస్తున్న వైద్య సిబ్బంది


ఎటపాకలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది


చింతూరులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది


వై.రామవరంలో దోమల మందు పిచికారీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రవికిషోర్

జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దాం


సొలభంలో భర్త విశ్వేశ్వరరాజుకు మద్దతుగా ప్రచారం సాగిస్తున్న జీకే వీధి జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం


కప్పలు గ్రామంలో ప్రచారం చేస్తున్న వైస్ సర్పంచ్ మోహన్‌రావు, నాయకులు


ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు


కిండంగిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ రత్నకుమారి, నాయకులు

జి.మాడుగుల: రానున్న సార్వత్రికల ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పాడేరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజుకి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ తన భార్య, జీకే వీధి జెడ్పీటీసీ సభ్యురాలు శివరత్నం మండలంలో పలు గ్రామాల్లో గురువారం విస్తృతంగా ప్రచారం సాగించారు. మండలంలో సొలభం పంచాయతీ కేంద్రంలోను సొలభం కాలనీ, కంతవరం తదితర గ్రామాల్లో ఆమె తన భర్తకు మద్దతుగా ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన పేదల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా పథకాలను అమలు చేశారన్నారు. నవరత్నాల పథకాలతో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించడం, నాడు-నేడు కింద పాఠశాలలు, ఇతర ప్రజావసర భవనాలు, పలు అభివృద్ధి పనులకు కోట్లాది రూపాయల నిధులు వెచ్చించారన్నారు. విద్యార్థుల తల్లుల ఖాతాల్లో అమ్మఒడి, విద్యాదీవెన, రైతులకు వైఎస్సార్ రైతు భరోసా, అక్కా చెల్లెలమ్మకు వైఎస్సార్ ఆసరా, చేయూత తదితర పథకాలు ద్వారా నేరుగా ఖాతాలకే సొమ్మును జమచేసిన ఘనత జగనన్నకే సాధ్యమయిందన్నారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి గుమ్మా తనూజరాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను గెలిపించాలని ఆమె గ్రామస్తులను అభ్యర్థించారు.

చింతపల్లిరూరల్: మండలంలో కొత్తపాలెం పంచాయతీ పరిధిలో కప్పలు, మూలగొంది గ్రామంలో వైస్ సర్పంచ్ పాంగి మోహన్‌రావు, వార్డు సభ్యుడు రాజారావు, సచివాలయ కన్వీనర్ బెన్నిబాబు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్న అందించిన సంక్షేమ పథకాలను గ్రామస్తులకు తెలియజేశారు. జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిగా గెలుపించుకుందాం అని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే రెండు ఓట్లు వేసి అరుకు ఎంపీ అభ్యర్థి గుమ్మ తనూజా రాణి, పాడేరు ఎమ్మెల్యే భ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వర రాజుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. 40 మంది మాజీ వలంటీర్లు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

పాడేరు: మండలంలోని కిండంగి పంచాయతీలో పాడేరు ఎంపీపీ సొనారి రత్నకుమారి, స్థానిక నాయకులతో కలిసి గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని కాంక్షిస్తున్న వైఎస్సార్‌సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేద్దామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. మాజీ ఎంపీపీ ఎస్వీ రమణ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

పాడేరు రూరల్(హుకుంపేట): మండలంలోని డోకులూరు పంచాయతీ గొట్టిపల్లి గ్రామంలో గురువారం పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గ్రామస్తులను అభ్యర్థించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, ఏఎంసీ చైర్మెన్ సూరిబాబు, సర్పంచ్‌లు కుర్రబోయిన సన్నిబాబు, చిట్టిబాబు, బసవన్నదొర, రాంబాబు, లక్ష్మణరావు, నీలకంఠం, నరేష్, ఎంపీటీసీ సభ్యులు సన్యాసిరావు, నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని వై.గొందిపల్లి గ్రామంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచ్ కొర్రా సుభద్ర, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి కంకిపాటి గిరిప్రసాద్ ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పేదల అభ్యున్నతికి పాటుపడిన సీఎం జగనన్నకు అందరూ అండగా నిలిచి, వైఎస్సార్‌సీపీకి మద్దతు ఇవ్వాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును గెలిపించాలని కోరారు. పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జి వంతల అరుణ్‌కుమార్, ఎంపీటీసీ సభ్యులు పసుపులేటి నాగమణి, కొర్రా రాజులమ్మ, వైస్ సర్పంచ్ రాంబాబు, కొర్రా త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు

హుకుంపేట: మండలంలోని గన్నేరుపుట్టు, చీకుమద్దుల పంచాయతీల్లో గడ్డవలస, డొంకినివలస, కారేగరువు, మచ్చలమామిడి, బొడ్డాపాడు, నందిపుట్టు, రంగరాజుపల్లి గ్రామల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడ గెమ్మెలి కొండబాబు ఆధ్వర్యంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, పార్టీ ఉపాధ్యక్షుడు కంబిడి చిన్నబ్బి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కొండలరావు, మండల గౌరవ అధ్యక్షుడు గండేరు చినసత్యం, సర్పంచ్‌లు కాకరి బొంజుబాబు, రేగం రమేష్, నాయకులు కాసులమ్మ, సింహాచలం, వెంకట్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


గన్నేరుపుట్టులో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు


గొట్టిపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు


వీఆర్ పురంలో మాట్లాడుతున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానాఫాజిల్


అడ్డతీగలలో అధికారులకు సూచనలిస్తున్న తహసీల్దార్ నాగమణి

వీఆర్ పురం/అడ్డతీగల: రానున్న ఎన్నికల్లో నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లోని మౌలిక సదుపాయాలు, విధుల నిర్వహణపై వీఆర్ పురం, అడ్డతీగల మండలాల్లో తహసీల్దార్లు, ప్రత్యేకాధికారులు గురువారం రూట్ ఆఫీసర్లు, సెక్టార్ అధికారులు, బీఎల్‌వోలతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీఆర్ పురం, అడ్డతీగల తహసీల్దార్లు సయ్యద్ మౌలానా ఫాజిల్, నాగమణి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయాలన్నారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఓటింగ్ రోజున ప్రతి రెండు గంటలకొకసారి పోలింగ్ శాతం ప్రకటన తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అడ్డతీగలలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో ఎ.రంగారావు, ఎంఈవో పి.శ్రీనివాసరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్, ఎస్ఐలు అప్పలరాజు, లతాశ్రీ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన అవసరం


సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ రఫీ

అనకాపల్లి: వ్యాపారాలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే చిరుధాన్యాలపై అవగాహన, ఆసక్తి పెంచుకోవాలని ఇండియన్ ఇనిస్టిట్యూట్ మిల్లెట్స్ రిసోర్స్ సెంటర్ హైదరాబాద్ శాస్త్రవేత్త డాక్టర్ డి.రఫీ అన్నారు. అంతర్జాతీయ చిరుధాన్యాల వ్యాపారాభివృద్ధి అనే అంశంపై మండలంలో తుమ్మపాల ఎస్‌వీడీఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తి చిరుధాన్యాలపై ఆసక్తిపెంచుకున్నట్టు ఆయన తెలిపారు. రైతులు మెట్టప్రాంతాల్లో చిరుధాన్యాలు పండించేందుకు ఎక్కువగా మక్కువ చూపుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వీడీఎస్ వ్యవస్థాపకులు కాండ్రేగులు జోగినాయుడు, రైతులు పాల్గొన్నారు.

ఆయుర్వేదంతో ఆపరేషన్లు లేకుండా వ్యాధుల నివారణ

కశింకోట: ఆయుర్వేద వైద్య విధానంలో శస్త్ర చికిత్సలు లేకుండా వ్యాధులను తగ్గించవచ్చని కన్నూరుపాలెం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాఖ వైద్యాధికారి టి. శిరీష అన్నారు. మండలంలోని కన్నూరుపాలెం ఆయుర్వేద వైద్యశాలలో గురువారం రోగులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడ్నీలో రాళ్లు, సైనసైటిస్, టాన్సిలైటీస్, వెన్ను సమస్యలు, సయాటిక, ఆనెలు, మొలలు, వెరికోజ్‌సిస్ తదితర వ్యాధులను శస్త్ర చికిత్సలు అవసరం లేకుండా తగ్గించవచ్చునన్నారు. జలుబు, దగ్గు, గొంతునొప్పి,తలనొప్పి, అజీర్ణం, అతిసారం, గ్యాస్, గాయాలు నివారణకు చికిత్స అందించి ఉచితంగా మందులు అందించనున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికమైన కీళ్ల వాతం, మెకాళ్ల నొప్పులు, పక్షవాతం, చర్మ వ్యాధులు, ఆస్తమా, ఎలర్జీ, మహిళల వ్యాధులు, బొల్లి, నరాలు, కండరాల వ్యాధులకు చికిత్స, మందులు ఉన్నాయన్నారు. తల్లి, పిల్లలు, గర్భిణులకు వైద్యం అందిస్తామన్నారు. ఆరోగ్యవంతంగా ఉండటానికి యోగా, ధ్యానం ఆచరించాలన్నారు. ఇందు కోసం ఇన్‌స్ట్రక్టర్లను నియమించారని, వారు దీనిపై అవగాహన కలిగించి శిక్షణ ఇస్తున్నారన్నారు.

30న జాబ్‌మేళా

తుమ్మపాల: పట్టణంలోని డీమార్ట్ సమీపంలో గల శివ ఐటీఐ కళాశాలలో ఈ నెల 30న జాబ్‌మేళా నిర్వహించనున్నట్టు ప్రిన్సిపాల్ కె.ఎస్.శివనారాయణ ఓ ప్రకటనలో తెలిపారు. ఫాక్స్‌కాన్, స్కైగార్డ్ ఎలక్ట్రానిక్స్, భారత్ బయోటెక్, ఇన్నిలోమ్, పానాసోనిక్, డిక్సాన్, ఇసుజు మోటార్స్ తదితరు కంపెనీల్లో టెక్నీషియన్ ఉద్యోగాలకు ఆయా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. టెన్త్, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులైన 35 ఏళ్ల వయస్సు లోపు నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరుకావచ్చని పేర్కొన్నారు. ఆయా ఉద్యోగాలను బట్టి నెలకు రూ.12 నుంచి రూ.16 వేల వరకు జీతం , ఇన్సెంటివ్, భోజనం, వసతి, రవాణా సౌకర్యం కల్పిస్తారని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్ల జెరాక్స్‌లతో హాజరు కావాలన్నారు. మరింత సమాచారం కోసం 9247836912, 9440641267 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని తెలిపారు.

నేడు గ్రామాల్లో ధనలక్ష్మి ఎన్నికల ప్రచారం

వీఆర్ పురం: మండలంలోని పెదమట్టపల్లి పంచాయతీ పరిధిలోని వెంకంపాలెం, పెదమట్టపల్లి, తమ్మయ్యపేట, గుర్రంపేట, నూతిగూడెం తదితర గ్రామాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి శుక్రవారం పర్యటించి, ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు ప్రకటనలో తెలిపారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని కోరారు.

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

అడ్డతీగల: మండలంలోని పలు గ్రామాల్లో శుక్రవారం ఎమ్మెల్సీ అనంతబాబు ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని నాయకుడు తోట రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని శుక్రవారం సాయంత్రం 3.30 గంటలకు బొడ్లంక పంచాయతీ పరిధిలో బొడ్లంకలో, సాయంత్రం 5.30కు గొండోలు, రాత్రి.7.00 గంటలకు కోనలోవ పంచాయతీ పరిధిలో కోనలోవ, రాత్రి 8.30 గంటలకు ఎల్లవరం పంచాయతీ పరిధిలో పాపంపేట గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు హాజరుకావాలని కోరారు.

రేపు గ్రామాల్లో ప్రచారం

ఎటపాక: మండలంలోని కుసుమపల్లి, గొమ్ముకొత్తగూడెం,గోగుబాక,బుట్టాయిగూడెం,బొట్లగుంట గ్రామాల్లో రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్టు పార్టీ నాయకులు తెలిపారు.

బీమాతో పేదలకు ఆసరా


బాధితులకు బీమా చెక్కును అందజేస్తున్న మేనేజర్ శోభ

కూనవరం: పేదలకు బీమా పథకం ఎంతో మేలు చేస్తుందని, లబ్ధిదారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీజీవీబీ కూనవరం బ్రాంచి మేనేజర్ శోభా అన్నారు. మండల పరిధిలోని చినార్కూరు గ్రామానికి చెందిన బంధం శ్రీనివాస్, భగవాన్ పురం గ్రామానికి చెందిన గడ్డం కన్నమ్మలు గత ఏడాది ప్రధాన మంత్రి జీవనజ్యోతి పథకం కింద బీమా పథకంలో చేరారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది ఫిబ్రవరిలో మృతి చెందారు. వారికి బీమా సౌకర్యం ద్వారా వేర్వేరుగా రూ.రెండు లక్షల చొప్పున మంజూరైంది. ఈ మేరకు ఆయా చెక్కులను ఏపీజీవీబీ బ్రాంచి మేనేజర్ శోభ బాధిత కుటుంబాలకు అందజేశారు. క్యాషీయర్ బలరామ్, ఐరిక్స్ ఆపరేషన్ మేనేజర్ రవికుమార్ తదితరులు ఉన్నారు.